నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
15 మే 2024
పేజీలు 8

**దేవిక**

భారతదేశ మొదటి ఓపెన్ సోర్స్ ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'దేవిక'ను సాఫ్ట్‌వేర్ డెవలపర్ మీహెచ్ ముఫీద్ రూపొందించారు. ప్రపంచంలో మొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'డెవిన్'కు పోటీగా దీన్ని రూపొందించినట్లు కేరళకు చెందిన ముఫీద్ ఏప్రిల్ 2న మీడియాకు వెల్లడించారు. దేవిక ఏజెంటిక్ ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. మనుషులు అందించే హైలెవెల్ సూచనలను అర్థం చేసుకోగలదు. యూజర్ల ప్రమేయం లేకుండా కంప్యూటర్ కోడ్‌లో లోపాల్ని ఇది సరిచేస్తుంది.

# తెలంగాణలో ప్రవహిస్తున్న ఏ నదిని 'భారతదేశ రైన్' అని పిలుస్తారు?



1. **తెలంగాణ అనే పదానికి సంబంధించి సరికాని అంశం?**
1) ప్రాచీన భారతదేశ చరిత్రలో గణతంత్ర రాజ్యాలుగా పరిగణించే 16 షోడశ మహాజనపదాల్లో బోధన్ రాజధానిగా ఉన్న అశ్మక జనపదం తెలంగాణ అస్థిత్వానికి మూలం
2) శాతవాహన రాజ్యస్థాపకుడైన శ్రీముఖుడు కరీంనగర్ ప్రాంతంలోని కోటి లింగాల కేంద్రంగా పరిపాలన కొనసాగించాడు
3) తెల్లాపూర్, వెలిచర్ల శాసనాల్లో తెలంగాణ అనే పదాన్ని స్పష్టంగా పేర్కొని ఉంది
4) కృష్ణానది పరీవాహక ప్రాంతంలో నివసించే ప్రజలను త్రిలింగులు అని పిలిచేవారు. త్రిలింగ అనే పదం నుంచి తెలంగాణ అనే పదం ఆవిర్భవించింది

2. **తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన రాజవంశాలు కాలక్రమం ఆధారంగా వరుసగా ఉన్న వాటిని గుర్తించండి?**
1) షోడశ మహాజనపదాలు- మౌర్యులు- ఇక్ష్వాకులు- శాతవాహనులు- కాకతీయులు- విష్ణుకుండినులు- బహమనీ సుల్తానులు- కుతుబ్‌షాహీలు- మొఘలులు- అసఫ్‌జాహీలు
2) షోడశ మహాజనపదాలు- మౌర్యులు- శాతవాహనులు- ఇక్ష్వాకులు- విష్ణుకుండినులు- కాకతీయులు- కుతుబ్‌షాహీలు- బహమనీ సుల్తానులు- మొఘలులు- అసఫ్‌జాహీలు
3) షోడశ మహాజనపదాలు- మౌర్యులు- శాతవాహనులు- ఇక్ష్వాకులు- విష్ణుకుండినులు- కాకతీయులు- బహమనీ సుల్తానులు- కుతుబ్‌షాహీలు- మొఘలులు- అసఫ్‌జాహీలు
4) షోడశ మహాజనపదాలు- శాతవాహనులు- మౌర్యులు- విష్ణుకుండినులు- ఇక్ష్వాకులు- బహమనీ సుల్తానులు- కాకతీయులు- మొఘలులు- కుతుబ్‌షాహీలు- అసఫ్‌జాహీలు

3. **స్టేట్‌మెంట్స్**
ఎ. గోల్కొండ రాజ్యాన్ని 1512లో సుల్తాన్ కులీ కుతుబ్ షా స్థాపించాడు
బి. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు 1687లో గోల్కొండను జయించి మొఘల్ సామ్రాజ్యంలో విలీనం చేశాడు
సి. నిజాం ఉల్ ముల్క్ అసఫ్‌జా 1724లో అసఫ్‌జాహీ రాజ్యాన్ని స్థాపించి 1948 వరకు పరిపాలించాడు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది. బి, సి తప్పు
2) ఎ తప్పు. బి, సి సరైనవి
3) ఎ, బి సరైనవి. సి తప్పు
4) ఎ, బి, సి సరైనవి

4. **స్టేట్‌మెంట్స్**
ఎ. తెలంగాణ సాంఘిక సాంస్కృతిక పునరుజ్జీవనంలో భాగంగా 1901లో కొమర్రాజు లక్ష్మణరావు హైదరాబాద్‌లో శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయాన్ని స్థాపించాడు
బి. రాజరాజ ఆంధ్ర భాషా నిలయాన్ని 1904లో హనుమకొండలో, ఆంధ్ర సంవర్ధిని గ్రంథాలయాన్ని 1910లో వరంగల్‌లో స్థాపించారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

5. **తెలంగాణ, మరాఠ్వాడ, కన్నడ భాషా ప్రాంతాలు అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలించిన కాలం?**
1) 1911 నుంచి 1948 వరకు
2) 1918 నుంచి 1948 వరకు
3) 1928 నుంచి 1948 వరకు
4) 1938 నుంచి 1948 వరకు

6. **స్టేట్‌మెంట్స్**
ఎ. తెలుగు భాషా సాహిత్యానికి పుట్టినిల్లుగా భావించే తెలంగాణకు చెందిన పాల్కురికి సోమనాథుడు కావ్య సాహిత్యంలో బసవ పురాణాన్ని రచించి ప్రాచీన సాహిత్యంలో ఆదికవి నన్నయ కంటే ముందే కావ్య రచన చేసిన ఘనత సాధించాడు
బి. హైదరాబాద్ సంస్థానంలో పర్షియన్ భాషా సంస్కృతి, తెలుగు భాషా సంస్కృతి కలయికతో మిశ్రమ సంస్కృతిగా దక్కన్ సంస్కృతి ఆవిర్భవించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

7. **తెలంగాణ ప్రాంతంలో కనిపించే 'గడీలు' దేనికి సంబంధించినవి?**
1) బ్రాహ్మణ పూజారులు నివసించే కుటీరాలు
2) జాగీర్దారీ వ్యవస్థలోని అగ్రవర్ణాలు గ్రామాలను పరిపాలించడానికి నిర్మించుకున్న కట్టడాలు
3) గ్రామాల్లో పోలీస్ పటేల్ వ్యవస్థ కోసం నిర్మించిన భవనాలు
4) దేశ్‌ముఖ్‌లు, దేశ్‌పాండేలు తమ విలాసవంతమైన జీవనం కోసం నిర్మించుకున్న ఎత్తయిన కట్టడాలు

8. **హైదరాబాద్ సంస్థానానికి వచ్చే ఆదాయంలో భూమి శిస్తు వాటా?**
1) 20 శాతం 2) 30 శాతం
3) 40 శాతం 4) 50 శాతం

9. **తెలంగాణలో ప్రవహిస్తున్న ఏ నదిని 'భారతదేశ రైన్' అని పిలుస్తారు?**
1) కృష్ణా 2) మంజీర
3) గోదావరి 4) ప్రాణహిత

10. **పాలమూరు జిల్లా పేరును ఏ నిజాం పేరుతో మహబూబ్‌నగర్‌గా మార్చారు?**
1) నాలుగో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్
2) ఐదో నిజాం ఉస్మాన్ మహబూబ్ అలీఖాన్
3) ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్
4) ఏడో నిజాం మీర్ ఉస్మాన్ మహబూబ్ అలీఖాన్

11. **జతపర్చండి.**

| జాతర | ప్రాంతం |
|---|---|
| ఎ. నాగోబా | 1. పెద్దమునిగల్ |
| బి. తుల్జాభవానీ | 2. నాగసానిపల్లి |
| సి. ఏడుపాయల | 3. కేస్లాపూర్ |
| డి. కేతకి సంగమేశ్వర స్వామి | 4. ఝరాసంగం |

1) ఎ-1, బి-4, సి-2, డి-3
2) ఎ-4, బి-2, సి-1, డి-3
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-3, బి-1, సి-2, డి-4

12. **స్టేట్‌మెంట్స్**
ఎ. గతేడాది తమ ఊరిని, పంట పొలాలను, పిల్లాపాపలను రక్షించినందుకు, రానున్న ఏడాదిలో ఇదేవిధమైన రక్షణ కల్పించమని వేడుకొనేందుకు గ్రామదేవతలకు భోజనాలు సమర్పించే బోనాల పండుగ తంతును ఊరడి అని అంటారు
బి. యువగండాలు, అకాల మృత్యుభయాల నుంచి రక్షణ కోసం గొల్లకుర్మలు మహిష పండుగ రూపంలో సదర్ పండుగను ప్రతి సంవత్సరం జరుపుకొంటారు
సి. తెలంగాణ హిందూ ముస్లిం ఐక్యతకు పీర్ల పండుగ ఒక ప్రతీక
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది. బి, సి తప్పు
2) ఎ, బి సరైనవి. సి తప్పు
3) ఎ, సి సరైనవి. బి తప్పు
4) ఎ, సి తప్పు. బి సరైనది

13. **నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రాచీన గిరిజన తెగ చెంచుల ఆరాధ్య దైవం?**
1) చెన్నకేశవ స్వామి 2) చెంచులక్ష్మి
3) మల్లికార్జునస్వామి
4) మహాలింగేశ్వర స్వామి

14. **మొఘల్ సుబేదారైన నిజాం ఉల్ ముల్క్ 1724లో స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పర్చుకున్నప్పటికీ ఎప్పటివరకు వారి అధికార పత్రాలపై మొఘల్ చక్రవర్తుల పేరుతోనే నాణేలను ముద్రించారు?**
1) 1752 2) 1754
3) 1756 4) 1758

15. **స్టేట్‌మెంట్స్**
ఎ. మదీనాకు చెందిన షేక్ ఉమర్ కర్నాన్ సంతతికి చెందిన మొదటి సాలార్‌జంగ్ అసలు పేరు నవాబ్ తురబ్ అలీఖాన్
బి. నాసిరుద్దౌలా కాలంలో ప్రధాన మంత్రిగా పని చేసిన సిరాజ్ ఉల్ ముల్క్ 1853లో మరణించడంతో ఇతని మేనల్లుడైన మొదటి సాలార్‌జంగ్ దివాన్‌గా నియమితులయ్యాడు
సి. మొదటి సాలార్‌జంగ్ మిచిగాన్ యూనివర్సిటీ నుంచి అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందాడు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది. బి, సి తప్పు
2) ఎ, బి సరైనవి. సి తప్పు
3) ఎ తప్పు. బి, సి సరైనవి
4) ఎ, బి, సి సరైనవి

16. **సాలార్‌జంగ్ పరిపాలనా సంస్కరణల్లో సరికాని అంశం?**
1) గతంలో ఉన్న పాలనా విభాగాలను రద్దు చేసి నిజాం రాజ్యాన్ని 5 సుబాలుగా, 17 జిల్లాలుగా విభజించాడు
2) సుబా ప్రధానాధికారి సుబేదార్, జిల్లా ప్రధానాధికారి అవ్వల్ తాలూక్‌దార్, తాలూకా ప్రధానాధికారి తహసిల్దార్
3) ఆర్థిక సంస్కరణల్లో భాగంగా హాలీ సిక్కా అనే రాగితో తయారు చేసిన రూపాయి నాణేలను ప్రవేశ పెట్టారు
4) రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా 1864లో ఏర్పాటు చేసిన రెవెన్యూ బోర్డును 1868లో రద్దు చేసి రెవెన్యూ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు

17. **జతపర్చండి.**

| విద్యాసంస్థ | నెలకొల్పిన సంవత్సరం |
|---|---|
| ఎ. చాదర్‌ఘాట్ హైస్కూల్ | 1. 1881 |
| బి. గ్లోరియో గర్ల్స్ హైస్కూల్ | 2. 1873 |
| సి. మదర్సా ఆలియా | 3. 1878 |
| డి. మదర్సా ఏ ఐజా | 4. 1870 |
| ఇ. సిటీ హైస్కూల్ | 5. 1878 |

1) ఎ-1, బి-2, సి-3, డి-5, ఇ-4
2) ఎ-4, బి-1, సి-2, డి-3, ఇ-4
3) ఎ-5, బి-4, సి-3, డి-2, ఇ-1
4) ఎ-3, బి-2, సి-5, డి-1, ఇ-4

18. **ఉర్దూ భాషలో ముల్కీ అంటే?**
1) స్థానికేతరుడు 2) స్థానికుడు
3) విదేశీయుడు 4) సమర్థతగల వ్యక్తి

19. **బహమనీ సుల్తానుల పరిపాలనా కాలంలో ఇరాన్, ఇరాక్, టర్కీ మొదలైన దేశాల నుంచి వచ్చి దక్కన్‌లో స్థిరపడిన వారిని ఏమని పిలిచేవారు?**
1) అఫాసియాలు 2) అఫాఖీలు
3) అఫాతీలు 4) అఫాకరియాలు

20. **ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ ఏ సంవత్సరంలో పార్శీ భాష స్థానంలో ఉర్దూను అధికార భాషగా ప్రకటించాడు?**
1) 1880 2) 1881
3) 1882 4) 1883

21. **స్టేట్‌మెంట్స్**
ఎ. నాన్ ముల్కీల ఆధిపత్యం, అహంకార ధోరణికి వ్యతిరేకంగా ముల్కీలు ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్‌కు అందించిన పత్రాన్ని ముల్కీ పత్రం అంటారు
బి. ముల్కీ చరిత్రలో కీలకమైన ముల్కీ గెజిట్‌ను 1888లో రూపొందించారు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

22. **ఏడో నిజాం ఉస్మాన్ అలీఖాన్ పరిపాలన కాలంలో ముల్కీల పరిరక్షణకు రూపొందించిన ఉస్మాన్ అలీఖాన్ ఫర్మానా 1919లో అంశం కానిది?**
1) ప్రభుత్వ ఉద్యోగాల్లో కేవలం ముల్కీలనే నియమించాలి
2) హైదరాబాద్ సంస్థానంలో 10 సంవత్సరాలు పని చేసిన వారి సంతానం ముల్కీలుగా గుర్తించబడతారు
3) భర్త ముల్కీ అయితే అతని భార్యకు కూడా ముల్కీ నిబంధనలు వర్తిస్తాయి
4) ముల్కీలుగా గుర్తింపు పొందాలంటే కలెక్టర్ స్థాయి అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుంది

23. **ఉస్మాన్ అలీఖాన్ ఫర్మానా 1933 ప్రధాన కారణం కాని అంశం?**
1) ఉస్మాన్ అలీఖాన్ ఫర్మానా 1919 తర్వాత కూడా నాన్ ముల్కీలను స్థానిక ఉద్యోగాల్లో నియమించడం
2) పంజాబ్‌కు చెందిన ఖాన్ సాహెబ్‌లను ఉన్నత ఉద్యోగాల్లో నియమించడం
3) ముల్కీలకు పదోన్నతుల్లో అవకాశం లేకపోవడం
4) నాన్ ముల్కీలకు ప్రైవేట్ వ్యాపారాలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎక్కువ అవకాశాలను కల్పించడం

24. **స్టేట్‌మెంట్స్**
ఎ. ముల్కీ ఉద్యమం సాధించిన విజయంతో 1935లో నిజాం ప్రజల సంఘం (నిజాం సబ్జెక్ట్ లీగ్/ జమీయత్ రిఫాయామే నిజాం)ను స్థాపించారు
బి. నిజాం సబ్జెక్ట్ లీగ్ హైదరాబాద్ ఫర్ ఆల్ అనే నినాదాన్ని ప్రచారం చేసింది
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

25. **నిజాం ప్రజల సంఘం (1935) అధ్యక్ష, కార్యదర్శి వరుసగా..**
1) నవాబ్ నిజామత్ జంగ్, మాడపాటి హనుమంతరావు
2) బూర్గుల రామకృష్ణారావు, నవాబ్ నిజామత్ జంగ్
3) మందుముల నర్సింగరావు, బూర్గుల రామకృష్ణారావు
4) నవాబ్ నిజామత్ జంగ్, బూర్గుల రామకృష్ణారావు

26. **నిజాం సబ్జెక్ట్ లీగ్ ఎప్పుడు రద్దయ్యింది?**
1) 1936 2) 1937
3) 1938 4) 1939

27. **హైదరాబాద్ శాసనసభను స్థాపించిన సంవత్సరం?**
1) 1893 2) 1894
3) 1895 4) 1896

28. **హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ స్థాపన ఎప్పుడు జరిగింది?**
1) 1938, జనవరి 29
2) 1938, ఫిబ్రవరి 28
3) 1939, జనవరి 28
4) 1939, మార్చి 1

29. **నిజాం ప్రభుత్వం హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీని ఎప్పుడు నిషేధించింది?**
1) 1938, సెప్టెంబర్ 5
2) 1938, అక్టోబర్ 7
3) 1938, సెప్టెంబర్ 7
4) 1938, డిసెంబర్ 7

30. **ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ ఎప్పుడు రాజ్యాధికారం చేపట్టాడు?**
1) 1909 2) 1910
3) 1911 4) 1912

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-3, | 3-4, | 4-1, |
| 5-1, | 6-3, | 7-2, | 8-3, |
| 9-3, | 10-3, | 11-4, | 12-3, |
| 13-3, | 14-4, | 15-2, | 16-3, |
| 17-2, | 18-2, | 19-2, | 20-1, |
| 21-3, | 22-2, | 23-4, | 24-1, |
| 25-4, | 26-4, | 27-1, | 28-1, |
| 29-3, | 30-3. | | |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

